వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 03
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
సెప్టెంబర్ 09, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## బీసీ కమిషన్ కు సహకరిస్తా

డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు

2లో..



# అంతా గోప్యం..!



## కమీషన్ల కోసం కక్కుర్తి



- కోట్లాది రూపాయల ప్రజాధనం స్వాహా
- పనులు పూర్తికాకుండానే బిల్లుల చెల్లింపు
- టెక్స్ టైల్ పార్క్ లో ఇష్టారాజ్యం
- అవినీతిపై విచారణ జరిపించాలని లబ్ధిదారుల డిమాండ్

వివరములు2లో..

హనుమకొండ జిల్లా మడికొండలో ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ పార్క్ లో ఇష్టారాజ్యం కొనసాగుతోంది. కమీషన్ల కోసం కక్కుర్తి పడిన అధికారులు పనులు పూర్తి కాకుండానే బిల్లులు చెల్లిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. లబ్ధిదారులకు తెలియకుండానే షెడ్డు నిర్మాణం మొదలుకొని పవర్ లూమ్స్ వచ్చేంతవరకు అంతా గోప్యత పాటిస్తున్నారు. అసలు బిల్డర్ ఎవరు? నిర్మాణానికి ఎంత ఖర్చవుతోంది? ఎలా నిర్మాణం చేస్తున్నారనే విషయాలన్నీ సస్పెన్స్ థ్రిల్లర్ కథను తలపిస్తున్నాయి. లబ్ధిదారులకు తెలియకుండానే బిల్డర్లకు డబ్బులు ట్రాన్స్ ఫర్ చేసి తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు, బిల్డర్లంతా కుమ్మక్కై అందిన కాడికి దండుకుంటున్నారు. ఖాతాదారుల వివరాలను గోప్యంగా ఉంచాల్సిన బ్యాంకు అధికారులు ఒకరి ఖాతా నుంచి మరో లబ్ధిదారుడి ఖాతాకు డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయడంపై లబ్ధిదారులు నిలదీస్తున్నారు. సబ్సిడీ వస్తుందని లబ్ధిదారులకు నమ్మబలికి సుమారు 60 మంది నుంచి రూ.6 లక్షలు వసూలు చేసి సొంతానికి వాడుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. టెక్స్ టైల్ పార్క్ లో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్



8లో..

## బీజేపీ సభ్యులుగా చేరుదాం..

వికసిత భారతాన్ని నిర్మిద్దాం | పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




2లో..

## వరద బాధితులకు చేనేత వస్త్రాలు

ముఖ్యమంత్రికి నేతన్నల వినతి



8లో..

## పుట్టుక నీది.. బతుకంతా దేశానిది

- వెలుగెత్తి చాటిన ప్రజా కవి
- కాళోజీకి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు

# అంతా గోప్యం..!



- **కమీషన్ల కోసం కక్కుర్తి**
- **కోట్లాది రూపాయల ప్రజాధనం స్వాహా**
- **పనులు పూర్తికాకుండానే బిల్లుల చెల్లింపు**
- **టెక్స్ టైల్ పార్క్ లో ఇష్టారాజ్యం**
- **అవినీతిపై విచారణ జరిపించాలని లబ్ధిదారుల డిమాండ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ జిల్లా మడికొండలో ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ పార్క్ మూతపడి మూడు సంవత్సరాలు కావస్తోంది. మూతపడిన సొసైటీకి ప్రత్యామ్నాయం చూపించడంలో గత పాలక వర్గం పూర్తిగా విఫలమైంది. అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా పనిచేసిన పాలకవర్గం పార్కు పరిస్థితి దిగజారి పోవడానికి కారకులయ్యారు. నమ్మిన లబ్ధిదారులకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన పాలకవర్గం వారికి తప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ పార్కు నిర్మాణాన్ని చేపట్టారన్న విమర్శలున్నాయి. టెక్స్ టైల్ పార్క్ నిర్మాణం, నిర్వాహలో భాగంగా టెక్స్ టైల్, వీవర్స్ వెల్ఫేర్, పర్పస్పర సహకార సంఘం లిమిటెడ్ రిజిస్టర్ నెంబర్ ఏఎంసీడీసీఓ 2009 /26 23 అనే సంస్థను తేదీ 22 అక్టోబర్ 2009 న ఏర్పాటు చేశారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సహకారంతో మడికొండ శివారులో 60 ఎకరాల భూమిని సొసైటీకి సంబంధించిన 364 మంది సభ్యులకు ఒక్కొక్కరికి 450 చదరపు మీటర్ల ప్లాట్ల చొప్పున ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారమే కేటాయించడం జరిగింది.

### లబ్ధిదారులకు తెలియకుండానే..

షెడ్డు నిర్మాణం నుంచి మొదలుకొని పవర్ లూమ్స్ వచ్చేంతవరకు లబ్ధిదారులకు తెలియకుండానే అంతా గోప్యత పాటిస్తున్నారు. వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన తీరుతో బిల్డర్ ఎవరు? నిర్మాణానికి ఎంత ఖర్చవుతుంది? ఎలా నిర్మాణం చేస్తున్నారనే విషయాన్ని లబ్ధిదారులకు తెలియకుండానే నిర్మాణం చేపట్టడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు, బిల్డర్లు కుమ్మక్కై షెడ్డు నిర్మాణం పూర్తి కాకుండా బిల్డర్ ఖాతాలోకి డబ్బులను ట్రాన్స్ ఫర్ చేసి ప్రత్యేకతను చాటుకున్నారు. అయితే ఇదంతా కమీషన్లకు కక్కుర్తి పడిన బ్యాంకు అధికారుల సహాయ సహకారాలతోనే జరిగిందన్న ఆరోపణలున్నాయి. గోప్యంగా బిల్డర్ల ఖాతాలోకి డబ్బులు బదిలీ చేయడంపై లబ్ధిదారులు మండిపడుతున్నారు.

### బ్యాంక్ లీలలు వేరయా..

బ్యాంకు అధికారుల అవినీతి వర్ణనాతీతంగా మారింది. వారి లీలలు వేరయా అంటూ లబ్ధిదారులు ముక్కుల వేలేసుకుంటున్నారు. బ్యాంకు ఖాతాదారుల వివరాలను గోప్యాంగా ఉంచాల్సిన వారు ఒకరి ఖాతా నుంచి మరో లబ్ధిదారుని ఖాతాకు డబ్బులు బదిలీ చేసి తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఇలా చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అయినప్పటికీ కాసులకోసం అడ్డదారులు తొక్కుతున్నారు. సొసైటీ పాత పాలకవర్గం, బిల్డర్లు, కెనరా బ్యాంక్ అధికారులు కుమ్ముక్కు ఒక్కో సభ్యుడు నుంచి రూ.35 లక్షల నుంచి రూ. 45 లక్షల వరకు సొసైటీ పాలకవర్గం మాట్లాడినా బిల్డర్లు పనులు పూర్తి చేయకుండానే బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై లబ్ధిదారుల ఖాతా నుంచి డబ్బులు బిల్డర్ కు ట్రన్ ఫర్ చేసుకున్నారు.

### రూ. 6లక్షలు మాయం..

సబ్సిడీ వస్తుందని లబ్ధిదారులకు నమ్మబలికి సుమారు 60 మంది సభ్యుల నుంచి రూ.6 లక్షలు వసూలు చేసి వాటిని సొంతానికి వాడుకున్నారు. అసలే మూతపడిన పరిశ్రమకు సబ్సిడీ ఎలా వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అయితే ఈ విషయాలు సంబంధిత అధికారులే చెప్పినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. సబ్సిడీ కోసం ఒక్కో లబ్ధిదారుడు ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు రూ.11.50 అయితే పార్కులో కొందరు పెత్తనం చేలాయిస్తూ రూ.10 వేలు వసూలు చేయడంపై నిరసన వ్యక్తం అవుతోంది. ఆగస్టు 31, 2023 చివరి తేదీ అని చెప్పి ముక్కుపిండి వసూలు చేసి డబ్బులను స్వాహా చేశారు. సబ్సిడీ వస్తుందన్న ఆశతో ఒక్కో లబ్ధిదారుడు రూ 50వేల వరకు ఖర్చు చేసినప్పటికీ సబ్సిడీ ఫైల్స్ జౌళి శాఖ కార్యాలయంలో ఇప్పటికీ మూలకుపడి మూలుగుతున్నాయి. సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రోత్సహించిన విషయంలో లబ్ధిదారులను మోసం చేసిన విషయమ స్పష్టమవుతోంది.

### కోట్లలో మోసం..

బతుకుతెరువు కోసం గత 40 సంవత్సరాల క్రితం తెలంగాణ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి సూరత్, భీమండి తదితర ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలస వెళ్లడం జరిగింది. వలస కార్మికుల నిర్మాణంలో భాగంగా వలస కార్మికులకు ఉపాధి కల్పించేందుకు అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో మరియు స్మాల్ ఎంటర్ప్రైజెస్ సీజీటీఎంఎస్ సీఈ స్కీం కింద 2019 సంవత్సరంలో ఒక్కో లబ్ధిదారుడికి రూ.86,94,240 నుంచి రూ.98,31,000 చొప్పున కెనరా బ్యాంకు వరంగల్ హనుమకొండ బ్రాంచ్ ద్వారా మంజూరు చేయడం జరిగింది. బిల్డర్లకు లబ్ధిదారుల మధ్య మెమోరాండం ఆఫ్ అండర్ స్టాడింగ్ (ఎంఓయూ) లేకుండానే బ్యాంక్ అధికారులు బిల్డర్ల అకౌంట్ లోకి లబ్ధిదారుల ఖాతా నుంచి డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయడం వివాదంగా మారింది. డైరెక్టర్ మామిడి రాజు ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణానికి బిల్డర్ కృష్ణా రెడ్డిని రూ.40 లక్షలకు మాట్లాడుకున్నాడు. కృష్ణారెడ్డి షెడ్డు నిర్మాణం పూర్తి చేయకుండానే అప్పటి బ్యాంక్ మేనేజర్ రాంబాబుతో కుమ్ముక్కై రూ.24 లక్షలు తన ఖాతాలోకి ట్రాన్స్ ఫర్ చేయించుకున్నాడు. ఎలాంటి పనులు చేయకుండానే మళ్లీ రూ.11 లక్షలను మరోమారు ట్రాన్స్ ఫర్ చేసుకున్నాడని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. డీపీఆర్ ప్రకారం అన్ని సౌకర్యాలతో షెడ్డు నిర్మాణం చేస్తేనే మొత్తం షెడ్డు నిర్మాణానికి రూ.18 లక్షల నుంచి రూ. 22 లక్షల వరకు మాత్రమే వ్యయం అవుతుంది. కానీ అందుకు విరుద్ధంగా ఒక్కో లబ్ధిదారుల నుంచి బిల్డర్ రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు డబ్బులు తీసుకుని పనులు పూర్తి చేయకుండానే షెడ్లను మధ్యంతరంగా వదిలిపెట్టడంపై లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బిల్డర్ ను కుదిర్చిన డైరెక్టర్ మామిడి రాజును అడిగితే తనకు బిల్డర్ విషయం తెలవదని తప్పించుకు తిరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ ఆస్తుల నిర్మాణంలో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు అధికారులు దశలవారీగా డబ్బులను బిల్డర్ కు ట్రాన్స్ ఫర్ చేయాల్సి ఉండగా పనులు పూర్తి చేయకుండానే బిల్డర్ కు డబ్బులు బదలాయించడం అనుమానాలకు దారితీస్తోంది. పనులు పూర్తి చేయలేదనే విషయంలో సదర్ బిల్డింగ్ కృష్ణారెడ్డిని ప్రశ్నిస్తే డబ్బులు అడిగితే ఇతర బిల్డర్లు డబ్బులను అడిగిన వారిపై ఎలా కోర్టులో కేసు పెట్టారో అదే విధంగా మీపై కూడా అలాంటి కేసులు పెట్టిస్తానని అవసరమైతే దాడులు చేయడానికి వెనుకాడనని ఖరాఖండిగా చెబుతున్నాడని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు గతంలో మడికొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆందోళనకు గురైన అబ్ధిదారులు తమకు తగు న్యాయం చేయాలంటూ ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ కు చేశారు. లబ్ధిదారులను మోసం చేసిన వారిపై పూర్తి విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







# వరద బాధితులకు చేనేత వస్త్రాలు

## ముఖ్యమంత్రికి నేతన్నల వినతి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** చేనేత సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్ వద్ద ఉన్న చేనేత ఉత్పత్తుల నిల్వలను ప్రభుత్వం కొనుగోలు చేసి, భారీ వర్షాలకు, వరదలతో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులకు పంపిణి చేసి ఆదుకోవాలని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కొత్తవాడకు చెందిన పలువురు నేతన్నలతో కలిసి సీఎంను కలిసిన వెంకటేశ్వర్లు నేతన్నలు ఉత్పత్తి చేసిన బెడ్ షీట్స్, కార్పెట్స్, లుంగీలు, టవల్స్ నిల్వలు పేరుకుపోయి, ఖరీదులు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వీటిని కొనుగోలు చేసి, వరద బాధితులకు పంపిణీ చేస్తే, ఇటు నేతన్నలకు, అటు వరద బాధితులకు సహాయం చేసినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా చేనేత భీమా పథకాన్ని 75 సంవత్సరాల వరకు వర్తింపచేయాలని, చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, గత కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాల దగ్గర ఖరీదు చేసిన మొత్తంలో 60శాతం నూలు ఇచ్చి, 40 శాతం పేమెంట్ నెలలోపు ఇచ్చి చేనేతను అదుకున్న విధంగానే రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేయాలని కోరారు. చేనేత కార్మికులకు ఐసీఐసీఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం, అంత్యోదయ ద్వారా 36 కిలోల బియ్యం పథకం అమలు చేయాలని, నేతన్నకు చేయుతను మగ్గానికి రూ.3,000 నేత కార్మికులకు రూ.2,000, అనుబంద కార్మికులకు రూ. 1,000 గత ప్రభుత్వం రెండు నెలలు పంపిణీ చేసి నిలిపి వేసిందని దాన్ని తిరిగి కొనసాగించి, కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.

# బీసీ కమిషన్ కు సహకరిస్తా

## డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల శాతం నిర్ణయం, కులగనణ చేపట్టడం, అలాగే కమిషన్ పరిధిలో ఉన్న పలు అంశాల విషయంలో ఎప్పటికప్పుడు తన సహకారాన్ని అందించడానికి అందుబాటులో ఉంటానని పూర్వ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. సోమవారం ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో నూతన పాలకవర్గం చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయ ప్రకాష్, బాలా లక్ష్మీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ.. కమిషన్ పరిధిలో కీలకమైన అంశాలు ఉన్నాయని వాటిని అత్యంత సమగ్రంగా, సమర్థవంతంగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని కొత్త కమిషన్ కు సూచించారు. తనకు ఉన్న సుదీర్ఘ అనుభవాన్ని కొత్త కమిషన్ కు అందించడానికి అయిన తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# 12న బీసీ సభను జయప్రదం చేయండి




**వరంగల్ వాయిస్, కాజీపేట :** బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ వార్షికోత్సవం సభను జయప్రదం చేయాలని కాజీపేట ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మేమెంతో-మాకంతా వాటా ఇవ్వాలని ప్రభుత్వాన్ని హనుమకొండ జిల్లా బాధ్యుడు పంకెర్ల కుమారస్వామి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ నెల 12 న హైదరాబాద్ లో జరిగే బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని పంకెర్ల కుమారస్వామి యాదవ్ కోరారు. అన్నిబీసీ కులాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశమంతా ఉద్యమాల చరిత్ర స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగాన శ్రమించింది అనగారిన కులాలేనన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బండెనక బండి కట్టి ఏ బండ్లే వస్తావు కొడుకో నైజాం సర్కారోడో అని ప్రశ్నించింది మహా జన కులాలేనని పేర్కొన్నారు. నక్సల్ బరి బాటలో ప్రాణాలకు సైతం లెక్క చేయక తుటాలకు ఎదురు నడిచింది, నడుస్తున్నది పీడిత కులాల ప్రజలే మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పసి పిల్లల నుంచి ముసలి వరకు ప్రాణ త్యాగాలకు సైతం లెక్క చేయక తెలంగాణ ధ్యాస శ్వాసగా పోరాడింది బహుజన కులాలే అని అన్నారు. కానీ, ఈ నాటి వరకు రాజ్యాధికారంలో మాత్రం అగ్ర కులాలు మాత్రమే అధికారంలో కొనసాగుతున్నాయి. తెలంగాణలో 70 శాతం ఉన్న బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్పా చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి, వడ్రంగి, ఒడ్డెర, పద్మశాలి, గొల్ల కుర్మా యాదవ్, మున్నూరు కాపు, ముదిరాజ్, గౌడ, రజక, మంగలి, బెస్త, గంగా పుత్ర, కొసాలి, బట్రాజ్, మందగొల్ల, గంగిరెద్దుల, ఇలా చిన్న పెద్ద తేడా లేకుండా బీసీ కులాలందరం అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం వరంగా మనకు వచ్చే వాటా ధనం కోసం 70 శాతం ఉన్న మేమెంతో - మనకంతా వచ్చేంత వరకు ఈ మహా సభలో చర్చించబోతున్నామన్నారు. అందుకని అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కదిలి రావాలని, బీసీ కులాలను కోరారు. తదనంతరం అయోధ్యాపురం గ్రామ మాజీ సర్పంచ్ గాదం యాదగిరి యాదవ్ మాట్లాడుతూ మమ్ములను కులవృత్తులకు మాత్రమే పరిమితం చేశారు. తప్ప మాకు చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. అలాగే తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని, పోరాటాలు చేసి ప్రాణాలు పోగొట్టుకున్నారు. తప్ప రాజ్యాధికారం దక్కకుండా మాత్రం తెస్తున్నారని అన్నారు. జరగబోయే 12న మల్కాజిగిరి, హైద్రాబాద్ లో జరిగే బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ వార్షికోత్సవ సభలో సోదరా సోదరి మునులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐరబోయిన రాజు యాదవ్, ఉప్పు కుమారస్వామి యాదవ్, బోయిని శ్రీనివాస్ యాదవ్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన పద్మశాలీలు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** పద్మశాలి నవ సమాజ నిర్మాణానికి నేడు సభ సక్సెస్ అయిందని జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత అన్నారు. సోమవారం రఘునాథపల్లి నుంచి ఆర్టీసీ బస్సుల్లో హైదరాబాదులో జరిగే సభకు పద్మశాలి చేనేత కార్మికులు, పద్మశాలి కులస్తులు తరలి వెళ్లారు. సభకు పద్మశాలి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. సభలో పద్మశాలీలను మరింత చైతన్యపరిచారు. త్వరలో వ్యవసాయ రైతులకు రుణమాఫీ లాగా పద్మశాలీలకు రూ.290 కోట్లు కూడా రుణమాఫీ జరిగే విధంగా పాటుపడతానని, సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రణాళిక అమలు చేయడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు రూ.30 కోట్లతో రుణమాఫీ సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు నాయకులు రాపోలు రామ్మూర్తి, మండల అధ్యక్షుడు కరిమికొండ వెంకటేశ్వర్లు, గుండ మధు, చింతకింది లక్ష్మీనారాయణ, వాల్లల అశోక్, మండలంలోని వివిధ గ్రామాల కులస్తులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలీలు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** హైదరాబాదులో జరిగిన చేనేత కార్మికులు, నేత కార్మికుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులు వివిధ బ్యాంకులలో తీసుకున్న రూ.30 కోట్లు మాఫీ చేస్తున్నట్లు, ఐఐహెచ్ టీకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టినందుకు పాత బకాయిలు చేనేత కార్మికులకు రూ.290 కోట్లు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని సంవత్సరాలు నేసిన అన్ని సంవత్సరాలు చేనేత బీమా వర్తిస్తుందని, టెస్కో ఎన్నికల జరిపించేందుకు ఆదేశాలు జారీ చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెప్పారు. రాబోవు కాలంలో చేనేత కార్మికులకు నెలకు రూ.25 వేలలభించే విధంగా పని కల్పించాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జయశంకర్ భూపాలపల్లి పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ కోరారు.

## భరత నాట్యంలో అలకనంద రాణించాలి



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** ఆర్యాణి సకల కళా వేదిక మహానాట్య నివేదన కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం ఫిల్మ్ భవన్ లో జరిగిన జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవ వేడుకల్లో ఆగస్టు నెలలో జరిగిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన పోటీలలో భరత నాట్య నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని నాట్య సౌగంధిక అవార్డుకు ఎంపికైన మల్హర్ మండలం ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన బానోత్ అలకనంద రాథోడ్ అవార్డు పొందారు. ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ శాస్త్రీయ నృత్య కారిణి టెంపుల్ సృష్టికర్త శ్రీ హీమాన్ని కాట్రగడ్డ చేతుల మీదుగా నాట్య సౌగంధిక అవార్డును అందుకున్నారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ చిన్న వయసులో నృత్య ప్రదర్శనలో రాణిస్తున్న కుమారి అలకనంద చదువుతో పాటు భరత నాట్యంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యాణి సకల కళా వేదిక చైర్మన్ దూడపాటి శ్రీధర్, కవి, గాయకులు డా.వీస్వీఆర్ వెంకటేష్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఒమర్ ఎజాస్ ఖాన్, హిందూ పరిషత్ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, తల్లిదండ్రులు బానోత్ దివ్య-రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రేపు ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయండి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దొరల భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం కష్టానికి తగిన ప్రతిఫలం కోసం అలుపెరుగని పోరాటం చేసిన చిట్యాల (చాకలి )ఐలమ్మ 39వ వర్ధంతిని ఊరూరా నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. నిజాం నిరంకుశ పాలనకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, దున్నే వాడికి భూమి కోసం, సామాజిక న్యాయం కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ నిర్వహించిన పాత్ర మహోన్నతమైనదని, తొలి భూ పోరాట వీర వనితగా చరిత్రలో ఆమె పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. సాహసోపేతమైన ఆమె పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. నేటికీ సమాజంలో భూమి సమస్య పరిష్కారం కాలేదని, సాగుభూములు, ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కుల వివక్షత కొనసాగుతున్నదని, సామాజిక న్యాయం అందని ద్రాక్ష గానే మిగిలిందని, ఈ పరిస్థితుల్లో ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సెప్టెంబర్ 10న ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించాలని, ఆమె ఆశయాల సాధన కోసం చైతన్యవంతంతో అంకితభావంతో పోరాడేందుకు ప్రతినబూనాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా తక్కెళ్లపల్లి అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆలనా వార్డులోని రోగులకు, వరద బాధిత నిర్వాసితులకు పండ్లు, బ్రెడ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుడు బానోత్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో స్వరాష్ట్ర సాధనకై అనేక ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఎనలేని కృషి చేశారని తెలిపారు. విద్యా గురువుగా విద్యార్థులను సన్మార్గంలో నడిపించి, ఎంతో మంది విద్యార్థులకు చక్కని భవిష్యత్ బాటలు వేశారని కొనియాడారు. విద్యావేత్తగా మొదలై ఉద్యమ ప్రస్థానం నుంచి రాజకీయ ప్రస్థానంలో అంచెలంచెలుగా ఎదుగుతూ మండలి చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకై నిలిచారని అన్నారు. ఇప్పటికీ తక్కెళ్లపల్లి రవీందర్ రావును విద్యా గురువుగా, రాజకీయ గురువుగా, సామాజిక వేత్తగా భావిస్తూ, పలువురు ఆయన ఆశయాలను ఆచరిస్తుండడం సంతోషంగా ఉందన్నారు.

# వరద బాధితులకు అండగా ఉంటాం

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం సందర్శించారు. భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలను ఇంటింటికి తిరిగి సందర్శించి వారికి అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం, తాగునీరు, సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాలను సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఇప్పటి వరకు (360) మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించి మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలోని (479) గృహాలు ఉన్నాయని ప్రతి ఇంటింటి సర్వే నిర్వహించి వరదల వల్ల నష్టపోయిన వివరాలు సేకరించడం జరిగిందన్నారు. గ్రామం పూర్తిస్థాయిలో సర్దుబాటు అయ్యేవరకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రత్యేక అధికారి నిత్యం గ్రామాన్ని సందర్శించాలన్నారు. వరద ప్రభావం వల్ల తెగిపోయిన చెరువు కట్టను వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ ద్వారా గ్రామంలో వరదల వల్ల పడిపోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే కొత్త స్తంభాలు వేయాలని అన్నారు. డీవీఆర్ గ్రూప్ స్వచ్ఛంద సంస్థ, వరదల్లో చనిపోయిన డాక్టర్ నునావత్ అశ్విని, స్మారకార్థం వందమంది బాధితులకు పది రకాల నిత్యావసర వస్తువులను మండల ప్రత్యేక అధికారి మరియన్న, కంపెనీ ప్రతినిధులు రవీందర్రావు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి జి.మరియన్న, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో బాలరాజు, వైద్య అధికారి డాక్టర్ నందన, గ్రామ కార్యదర్శి అరుణ, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 09, సెప్టెంబర్ 2024
www.warangalvoice.net

# కాళోజీ నారాయణరావు చరిత్ర నేటి తరానికి ఆదర్శం

## టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీఎన్పీడీసీల్ ), విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం కాళోజీ నారాయణరావు 110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంచార్జి డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి.తిరుపతి రెడ్డి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలు వేశారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించిన ప్రజాకవిగా కీర్తి గడించారన్నారు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో ప్రస్ఫుటంగా కనబడతాయని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, తెలంగాణ బాస, యాసలోనే జీవన విధానం ఉన్నదని తెలిపారు. మాండలిక భాష గొప్పదనాన్ని చాటిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కొనియాడబడుతారన్నారు. 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందారని తెలిపారు. ప్రజా హక్కుల కోసం పరితపించి పోరాటమే తన ఊపిరిగా జీవిత ప్రస్థానాన్ని తుది వరకు కొనసాగించిన ప్రజాకవి కాళోజి అని పేర్కొన్నారు. ఆయన చరిత్ర నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని చెబుతూ తన అక్షరాయుధాలను సంధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్(హెచ్ ఆర్ డీ) బి.అశోక్ కుమార్, ఇంచార్జి డైరెక్టర్(ప్రాజెక్ట్స్) టి.సదర్ లాల్, ఇంచార్జి డైరెక్టర్ ఫైనాన్స్ వి.తిరుపతి రెడ్డి, సీవీవో బి.జనార్దన్, సీజీఎంలు కె.తిరుమల్ రావు, రాజు చౌహాన్, కె.కిషన్, రవీంధ్రనాథ్, అశోక్, బికంసింగ్, జీఎంలు మాధవరావు, మల్లికార్జున్, దేవేందర్, నాగప్రసాద్, వేణు బాబు, అన్నపూర్ణ, కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశం, ఇంజినీర్స్, అకౌంట్స్, పీఅండ్ జీ ఉద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహా కవి కాళోజి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీసీఓ వెంకటేశ్వర్లు, ఏడీ గ్రౌండ్ వాటర్ వాటర్ సురేష్, డీహెచ్ఓ జి.మరియన్న, డీఏఓ విజయ నిర్మల, డీపీఓ హరి ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాలలో..




**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రజాకవి కాళోజి నారాయణ రావుజయంతి వేడుకల్లో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ పాల్గొన్నారు. పరకాల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా కాళోజి జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డిపూలమాల వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్లు, కమిషనర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజికి ఘన నివాళి



**వరంగల్ వాయిస్ నడికూడ :** ఉద్యమమే ఊపిరిగా బతికిన మహామనిషి నా గొడవ పుస్తక రచయిత కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రజా కవి కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని చెప్పారు. తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడిగా అభివర్ణించారు. వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని తెలిపారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన వారు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్, మహమ్మద్ ఆసిఫ్, సాగర్. రాధిక, స్వప్న, ప్రకాశ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుక నీది.. బతుకంతా దేశానిది



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోనబోయిన సతీష్, కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని తెలంగాణలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటారు .వరంగల్ జిల్లాకు చెందిన కాళోజీ నారాయణరావు సామాన్యుల జీవితంలోని దైనందిన అంశాల గురించి అనేక కవితలు, కథలు, నవలలు రాశారు. కాళోజీ నారాయణరావు రాసిన "నా గొడవ"ఆయన రచనలన్నింటిలోకీ అత్యంత ప్రసిద్ధమైంది. అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక. పుట్టుక నీది-చావు నీది-బతుకంతా దేశానిది. నిజాం వ్యతిరేకంగా తీవ్ర స్వరంతో కవితలు రాసిండు. నిజాం దుష్కృత్యాల్ని తన సహజ శైలిల తూర్పారబట్టిండు. నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, మేకల లింగమూర్తి, పరాశరం జయకృష్ణ, శ్రీధర్ల కుమార్ స్వామి, శెట్టి దేవరాజు, యెగ్గడి సుస్మిత, కళాశాల సిబ్బంది రవీందర్, రాజు, లింగయ్య, వనమ్మ, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి కాళోజి



**వరంగల్ వాయిస్, కేయూ :** ఉద్యమస్ఫూర్తి కాళోజి అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో "ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు జయంతి" సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని బోధనా, బోధనేతర ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్ లాల్, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య ఏటూరు జ్యోతి, డాక్టర్ బి.దీపా జ్యోతి, డాక్టర్ మేఘనా రావు, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ కుమార్ తో పాటు పలువురు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

## వరంగల్ డీపీఎస్‌లో కాళోజి జయంతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పెద్ద పెండ్యాల్ మండలంలోని డీపీఎస్ పాఠశాలలో కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ రవికిరణ్ రెడ్డి పాల్గొని తెలుగు భాష మాధుర్యాన్ని, తెలంగాణ భాష సౌందర్యాన్ని భాషపై తనకున్న అభిరుచిని విద్యార్థులతో పంచుకున్నారు. 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృభాష తెలుగు'అని ఎలుగెత్తి చాటిన మహానుభావుడు కాళోజీ అన్నారు. తెలంగాణ పలుకుబడితో ప్రజల మాట, వ్యధలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం.. అందరికీ ఆదర్శప్రాయం. అందుకే ఆయన జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో, ప్రసిద్ధ తెలంగాణ కవుల, రచయితల, వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్నారెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్కజి బడిలో ..




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కే వాసు కాళోజీ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అనంతరం తెలుగు భాషోపాధ్యాయులు వలస పైడి మాట్లాడుతూ కాళోజి తెలంగాణ ధిక్కారస్వరం అన్నారు. ప్రజల గొడవని తన గొడవగా మలచిన కాళోజి ప్రజలతో మమేకమై జీవితాన్ని సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలు, ఈ శ్రీనివాస్, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, నరసయ్య, వేణుగోపాల్, డి.కిరణ్ కుమార్, విద్యాసాగర్, మనోహర్, పద్మావతి ,రమాదేవి, కాంతయ్య, వీరస్వామి తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరకాల ఎంపీడీవో ఆఫీస్‌లో..



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సీహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, సిబ్బంది పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ పదవి బీసీలకు ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నాం

### వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకే పీసీసీ పీఠం ఇవ్వాలని తాము చేసిన పోరాటం ఫలించిందని అనివార్యంగా బీసీలకు పీసీసీ పీఠం కట్టబెట్టడాన్ని తాము స్వాగతిస్తున్నామని అని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీసీల ఆకాంక్షలను గౌరవించి సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకొని చివరికి బీసీలకు పీసీసీ పీఠం కట్టబెట్టి బీసీలను గౌరవించినట్లుగా భావిస్తున్నామని, అందుకు బీసీ సమాజం తరఫున రాహుల్ గాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు ధన్యవాదాలు తెలిపారు. అతి సామాన్యమైన బీసీ కుటుంబంలో పుట్టి అంచెలంచలుగా పీసీసీ స్థాయికి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ కు తెలంగాణ రాష్ట్రంలోని బీసీల తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని సాయి నగర్ కాలనీ వాసులు ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన పరకాల సీఐ క్రాంతి కుమార్, 9వ వార్డ్ కౌన్సిలర్ పూర్ణ చారి పాల్గొన్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుడిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో కుల భేద విభేదం లేకుండా అన్ని మతాలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండి పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కటి రమేష్, భిక్షపతి, రామ్ చందర్, వీరయ్య, నరేందర్, శ్రీరాములు, డాక్టర్ నవీన్, పాపిరెడ్డి, రాజేందర్, రమేష్, రాజు, ప్రభాకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన చిలకల రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నెక్స్ట్ జనరేషన్ యూత్ సభ్యులు సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.27 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మోరే రాజన్న, మోర శీను, కూరాకుల రాజు, గంగాడ సుధాకర్ రెడ్డి, బొడిగె కుమారస్వామి, కోసరి కట్టన్న, కూరాకుల సంతోష, పోలేపల్లి అశోక్, బోయిన్ లింగన్న, బల్ల రమేష్, ప్శిట్టల సంజీవయ్య, బోయగాని సాంబయ్య, పెద్దిరెడ్డి రఘోతం రెడ్డి, ముక్క శ్రీధర్, బత్తిని కుమార్, డాక్టర్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని రామన్నపేటలో డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామన్నపేటలోని పాఠశాల వీరభద్ర గల్లీలో గల గోసిగొల్ల వాడకు నివాసముంటున్న గద్వాల సరోజన గృహం సోమవారం తెల్లవారుజామున వర్షాలకు కుప్పకూలింది. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో ట్రస్టుచే నిత్యావసర సరుకులైన బియ్యం, పప్పు, నూనె, కారం, ఇతర సామాగ్రి బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం మానవతా దృక్పథంతో ఈ సహకారం అందించడం జరిగిందని తెలిపారు. తమ ఎన్జీవో సంస్థ ద్వారా ఎక్కువ మందికి సాయం చేయడానికి వీలు కాదు కాబట్టి, ప్రభుత్వం బాధితులను గుర్తించి సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, సామ్రాట్, మల్లమ్మ, ఎల్లమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు.. రైతులందరికీ రుణ మాఫీ చేస్తాం

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**వరంగల్ వాయిస్, కాటారం :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హత ఉన్న రైతులందరికీ రుణ మాఫీ అవుతుందని రాష్ట్ర ఐటీ, ఈసీ, ఐసీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పర్యటించిన అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. కొంత మంది ప్రతి పక్ష నాయకులు సాంకేతిక పరంగా బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను అనువుగా చేసుకొని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒక వైపు ప్రకృతి వైపరీత్యంతో ఏర్పడిన అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. స్వయానా ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉంటూ సహాయక చర్యలు చేపట్టి వారిని ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారని వివరించారు. ఎప్పుడు లేని విధంగా వరద సహాయ చర్యలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అప్పటి ప్రభుత్వ హయాంలో గత పది సంవత్సరాలలో వరదలు వచ్చినా, పంట నష్టం జరిగినా, ఇండ్లు కూలిపోయిన ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్టం వచ్చినా జిల్లా యంత్రాంగంతో పూర్తి స్థాయిలో సర్వే చేపించి, పంట నష్ట పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రతి రైతుకు అండగా ఉంటామని తెలిపారు. అదే విధంగా ఇలాంటి విపత్తు సమయంలో సహాయక చర్యల్లో పాల్గొనక పోవడమే కాకుండా, విమర్శలు, రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. మాజీ ఎంపీపీ సంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్, తెప్పల ప్రభాకర్, తెప్పల దేవేందర్, కదారి విక్రమ్, కుంభం రమేష్, ఓం సింగ్, జాడి రమేష్, చిట్టూరి మహేష్, మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానంతో తలసేమియా చిన్నారులకు చేయూత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గుజ్జారి శ్రీధర్ బాబు తనయుడు గుజ్జారి యశోరామ్ పుట్టినరోజు సందర్భంగా తలసేమియా బాధితులను కాపాడేందుకు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లి వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి అతిథులుగా హనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్ విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన పుల్లూరు వేణుగోపాల్ మాట్లాడుతూ ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్త దాన శిబిరం ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గుజ్జారి శ్రీధర్ బాబు, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ నాగవెల్లి నరేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారు ప్రతి మూడు నెలలు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తునందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో జగన్నాథం ప్రవీణ్, నాగవెల్లి సరిత, నాగవెల్లి సాయి సిద్ధాంత్, ట్రాన్స్ జెండర్ లీడర్ రంజిత, రెడ్ క్రాస్ డాక్టర్ డా.మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ గుల్లెపెల్లి శివ కుమార్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, పాము రాజు, విద్యాసాగర్, వెంకటేష్, రెడ్ క్రాస్ సిబ్బంది కె. జగదీశ్వర్, సతీష్ బాబు, పోశాలు రక్తదాతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం మోడల్ స్కూల్ ను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి రాష్ట్ర ఐటీ, ఈసీ, ఐసీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలకు సంబంధించిన పలు మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలకు సంబంధించిన ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలను, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగ్గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచి ఉన్నతమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అంతకు ముందు వర్షంలో సైతం గంగారంలో పలు కుటుంబాలను పరామర్శించారు.

## ఎంజేపీలో మహేంద్ర జాలం

**బాలికల పాఠశాలలో పదేళ్లుగా తిష్ట**

**అన్నీ తానే అన్నట్లుగా వ్యవహారం**

**ఉన్నతాధికారుల అండదండలే కారణమా?**




**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే కొన్ని పాఠశాలలో అభం శుభం తెలియని చిన్నారులపై వేధింపులు, అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్న విషయం తెలిసిందే. కమలాపూర్ ఎంజేపీ బాలికల పాఠశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా ఓ పురుష మహేంద్రుడు గత పది సంవత్సరాలుగా ఎలా పని చేస్తున్నారని, ఎదిగిన ఆడపిల్లలు చదువుకునే పాఠశాలలో పురుషుడు ఎలా పనిచేస్తున్నాడని, ఇదే పాఠశాలలో తెలంగాణ రాష్ట్రం ఉలిక్కిపడే విధంగా ఓ ప్రముఖ పత్రికలో వచ్చిన వార్త మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసిందని ఆడపిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. ఇంకా కొందరు పేరెంట్స్ అయితే ప్రిన్సిపల్, ఆర్ సీఓ లాంటి పై అధికారుల అండదండలతోనే ఈ బాలికల పాఠశాలలో పనిచేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. బాలికల పాఠశాలలో డీఈవోగా పనిచేస్తున్న పురుష మహేంద్రుడిని వెంటనే అక్కడి నుంచి తీసివేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ విద్యాశాఖ ఉన్నాతాధికారులను వేడుకుంటున్నారు.

# కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తాడిత, పీడిత ప్రజలంతా కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి, దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండలోని బస్టాండ్ సెంటర్ లో మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు, చైనా విప్లవ రథసారధి కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలోని ఏడు దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో ప్రభుత్వాలు ప్రజలకు కనీసం ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా, ఆదాని, అంబానీ, టాటా, బిర్లా లాంటి పెట్టుబడి దారుల ఆర్థిక దోపిడికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు అసెంబ్లీలో, పార్లమెంట్లలో చేసే చట్టాలు సంస్కరణలు దేశ ప్రజలను పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావుల నుంచి బయట పడేయలేక పోతున్నాయని, ప్రజల కనీస మౌలిక సమస్యలు తీర్చలేక పోయాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాలని, చైనాలో మావో నిర్వహించిన తరహాలో దేశంలో పోరాటాలను నిర్వహించి అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అర్షం అశోక్, మైదం పాణి, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గణపతి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా విగ్రహములను నిమజ్జనం చేయు ఉర్సు చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు భక్తులకు కలగకుండా అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో అడిషనల్ కమిషనర్ సీహెచ్ రాజేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నిమజ్జనం జరుగు ప్రదేశంలో నాలుగు క్రేన్లు ఏర్పాటు చేయాలని, ఉర్సు చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క చెత్తా చెదారం ఉందని, దానిని వెంటనే తొలగించాలన్నారు. విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని, రోడ్లు సమాంతరం చేసి మొరం పోసి చదు చేయాలని, పారిశుద్ధ పనులు చేపట్టాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రధాన రహదారులలో గుంతలను పూడ్చాలని వినతి పత్రంలో కోరారు. అడిషనల్ కమిషనర్ రవీందర్ రెడ్డి స్పందించి వెంటనే తగు ఏర్పాటు చేయుటకు అధికారులను ఆదేశించారు.

## నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ విజేత సాయి అక్షితకు ఘన స్వాగతం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ నగరంలోని 6వ డివిజన్ చెందిన కందుకూరి సాయి అక్షిత నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ లో బ్రౌన్ మెడల్ సాధించింది. తిరిగి సోమవారం వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకోవడంతో సాయి అక్షితకు దండ శాలువా మెడలో వేసి స్వీట్ తినిపించి ఘన స్వాగతం పలికారు. సాయి అక్షితకు తండ్రి కందుకూరి చరణ్ కుమార్, తల్లి కందుకూరి సుహాసిని, సోదరుడు సాయి సన్నిత్, చెల్లె సాయి ప్రణీత, కందుకూరి సాయి అక్షిత ఉన్నారు. తేజస్వి హైస్కూల్ నయీంనగర్ లో టెన్త్ క్లాస్ చదువుకుంటూ బాక్సింగ్ నేర్చుకుంది. బాక్సింగ్ కోచ్ దేవరకొండ ప్రభు దాస్ దగ్గర ఒక సంవత్సరం నుంచి కోచింగ్ తీసుకొని నేషనల్ లెవెల్‌లో బ్రౌన్స్ మెడల్ సాధించింది. ఫోన్ ద్వారా పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ బాక్సర్లు నమిండ్ల రమేష్, మంద వినోద్, సాయి ప్రణీత, చందన పూజ, మహేష్, భాను ప్రకాష్, భార్గవ్, పవన్, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# అక్రమాలపై గురిపెట్టిన గొప్ప ప్రజా కవి కాళోజి



## ప్రిన్సిపాల్ సంపత్ కుమార్

**వరంగల్ వాయిస్, పరకాల :** పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని, నాటి తెలంగాణ ఉద్యమానికి తన రచనలతో, కవిత్వంతో ఊపిరి పోసిన మహనీయుడు గొప్ప ప్రజాకవి కాళోజి నారాయణరావు అని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె సంపత్ కుమార్ అన్నారు. సోమవారం పరకాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్, అధ్యాపకులతో కలిసి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన గొప్ప ప్రజాకవి కాళోజి నారాయణరావు అని అన్నారు. అన్యాయాలు అక్రమాలపై గురిపెట్టిన ఒక ఆయుధం కాళోజి కవిత్వం అని, సాహిత్య ప్రపంచంలో నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం కాళోజి రచనలు అని కొనియాడారు. పుట్టుక నీది, చావు నీది, బతుకు అంత దేశానిది అని చాటి చెప్పిన మహాకవి ప్రజా కవి కాళోజి ఆశాయాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని, అన్యాయాలను ఎదిరించి ముందుకు సాగుతూ, సమాజ హితం కోసం మహనీయుని లాగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎండీ సర్దార్, అధ్యాపకులు మాధవి లత, కృష్ణమోహన్, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, రమాదేవి, రవీందర్, రాజు, జగన్ నాయక్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**వరంగల్ వాయిస్, గీసుకొండ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీఎస్ఎస్ కళాకారులు సూచించారు. గీసుగొండ మండలంలోని వంచనగిరిలో సోమవారం కళాజత కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో టీమ్ లీడర్ అంకం రామనాథం, సభ్యులు హింగే అరవింద్ కుమార్, జూపాక శివ, మరముల్ల ఆనందం, తల్లపెల్లి అశోక్ కుమార్, కందకట్ల రామకృష్ణ, ఇల్లందుల సతీష్, ఈటల సమ్మన్న, ఎలబోయిన రాజు, మాటేటి అనిత, గుగులోతూ శాలిని, మేకల విజయ, జడల హరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన టీపీసీసీ చీఫ్‌ను కలిసిన రాజనాల శ్రీహరి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం కాంగ్రెస్ నేత రాజనాల శ్రీహరి కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ని పీసీసీ చీఫ్ గా నియమించిన సోనియాగాంధీ రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని రాయపర్తి పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ స్వాతి తెలిపారు. సోమవారం డీఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి ఆదేశానుసారం నడికూడ మండలం రాయపర్తి పీహెచ్ సీ పరిధిలో జ్వరాలను అరికట్టేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ముస్త్యాలపల్లి, పరకాల పట్టణంలోని 13వ వార్డు ఎస్సీ కాలనీలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముస్త్యాలపల్లి గ్రామంలో 58మందికి, పరకాల పట్టణంలో 75 మందికి చికిత్స అందించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలను తినాలని, మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకొని రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అనూహ్య, అపర్ణ సిబ్బంది ఎలిజబెత్, రాజకుమార్ సూపర్ వైజర్స్, ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, ఇతర అధికారులు వినతులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల ఉన్నతాధికారులను చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుంచి 92 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మళ్ళీ వీరి కాంబోలో మరో మూవీ..



ఇటీవలే సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని. ఆగస్టు 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వచ్చిన చిత్రం అంటే సుందరానికి. ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే రెండోసారి వచ్చిన సరిపోదా శనివారం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే నాని, వివేక్ ఆత్రేయ ముచ్చటగా మూడో సినిమా చేయబోతున్నారా..? అంటే తాజా అప్‌డేట్ అవుననే చెబుతోంది. ఈ మూవీ సక్సెస్ మీట్‌లో నాని మాట్లాడుతూ.. సినిమాను విజయవంతం చేసిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశాడు. అంతేకాదు తాను వివేక్ ఆత్రేయతో మరో సినిమా కూడా చేయబోతున్నానని ప్రకటించాడు. రాబోయే సినిమా కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతుందని కూడా చెప్పి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ఈ కామెంట్స్‌తో నానిని ఇక ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్‌లో చూసేయొచ్చని తెగ సంబరాలు చేసుకుంటున్నారు అభిమానులు, మూవీ లవర్స్. నాని ఇప్పటికే హిట్ 3 సినిమా ప్రకటించాడని తెలిసిందే. హిట్ ఫ్రాంఛైజీలో శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మే 1 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా చేయబోతుండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# మనమే ముందు జాగ్రత్త పడాలి

## క్యాస్టింగ్ కౌచ్‌పై ఆదాశర్మ




ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అంశంపై అదా శర్మ స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఎప్పుడైన క్యాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొన్నారా..? అన్న ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. 'నిజం చెప్పాలంటే.. నేను నేల మీదనే కూర్చున్నాను.. సోఫా (కౌచ్)లో కూర్చోవాలని అనుకోలేదు' అన్నారు. 'మనం సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. ఎవరైనా మనతో తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి. ఆ సమయంలో మనం ఏం చేయాలనేదానిపైనే దృష్టి పెట్టాలి. పక్కవారి అభిప్రాయాలను తీసుకోకూడదు. ఏ రంగంలోనైనా సపోర్ట్ నెట్‌వర్క్ కలిగి ఉండడం ముఖ్యం. నాకు మద్దతు ఇచ్చేవారు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నందుకు సంతోషిస్తున్నాను' అని వివరించారు. 2008 నుంచి ప్రారంభమైన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నట్లు అదా వివరించారు. ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు సాగినట్లు చెప్పారు.



'హార్ట్ ఎటాక్'తో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు నటి అదాశర్మ. 'సన్నాఫ్ సత్యమూర్తి', 'గరం', 'క్షణం', 'కల్కి' చిత్రాల్లో నటించారు. గతేడాది విడుదలైన 'కేరళ స్టోరీ' ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అదా నటించిన 'ది గేమ్ ఆఫ్ గిర్గిత్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఐశ్వర్య లక్ష్మి లుక్


## నెట్టింట వైరల్



సాయి దుర్గ తేజ్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రోహిత్ కేపీ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది. మేకర్స్ చాలా రోజుల తర్వాత కొత్త అప్‌డేట్ అందించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోన్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఐశ్వర్యలక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వసంత పాత్ర లుక్ షేర్ చేశారు. నిర్మానుష్య ప్రదేశంలో కనిపిస్తున్న ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో సాయి తేజ్ ఒక యోధుడి పాత్రలో నటిస్తున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ప్రస్తుతం ఈమూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది.




# రాజ్ తరుణ్ కేసులో బిగ్ ట్విస్ట్



లావణ్యతో రాజ్‌తరుణ్ పదేళ్లు సహజీవనం చేసినట్లు గుర్తింపు హీరో రాజ్ తరుణ్, లావణ్య కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. రాజ్ తరుణ్ తనకు కావాలని లావణ్య చెబుతోంది. మరోవైపు పోలీసులు ఈ కేసులో రాజ్ తరుణ్ నిందితుడేనని చెబుతున్నారు. రాజ్ తరుణ్, లావణ్య పదేళ్ల పాటు సహ జీవనం చేశారని కూడా పోలీసులు చెబుతున్నారు. రాజ్‌తరుణ్–లావణ్య కేసులో పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఛార్జ్‌షీట్‌లో రాజ్‌తరుణ్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చారు. లావణ్యతో రాజ్‌తరుణ్ పదేళ్లు సహజీవనం చేసినట్లు పేర్కొన్నారు. పదేళ్లపాటు రాజ్‌తరుణ్–లావణ్య ఒకే ఇంట్లో ఉన్నారని చార్జిషీట్‌లో తెలిపారు. లావణ్య చెబుతున్న దాంట్లో వాస్తవాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. లావణ్య ఇంటి వద్ద పోలీసులు సాక్ష్యాలు సేకరించారు. ఇప్పటికే ఈ కేసులో రాజ్‌తరుణ్ ముందస్తు బెయిల్ తీసుకున్నాడు. అయితే ఈ విషయమై ఏబీఎన్‌తో లావణ్య మాట్లాడుతూ.. రాజ్ తరుణ్‌పై ఛార్జ్ షీట్ దాఖలు చేయడం శుభ పరిణామమని తెలిపింది. రాజ్ తరుణ్‌కి వ్యతిరేకంగా వెళ్లాలని తనకు లేదని తెలిపింది. తనకు రాజ్ తరుణ్ కావాలని పేర్కొంది. రాజ్ తరుణ్ ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత మానసికంగా ఎంతో బాధపడ్డానని వెల్లడిచింది. శేఖర్ భాష అనే వ్యక్తిని అస్త్రంగా ఉపయోగించి తనపై ఎన్నో నిందలు వేశారని లావణ్య పేర్కొంది.రాజ్ తరుణ్, తాను పదేళ్లపాటు కలిసి సంసారం చేశామనేది అనేది వాస్తవమని లావణ్య తెలిపింది. వాటికి సంబంధించిన ఆధారాలన్నీ పోలీసులకు ఇచ్చానని వెల్లడిరచింది.

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, సెప్టెంబర్ 09, 2024



# బీజేపీ సభ్యులుగా చేరుదాం..

**వికసిత భారతాన్ని నిర్మిద్దాం**

**పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరుదాం..వికసిత భారతాన్ని నిర్మిద్దామని ఆ పార్టీ వనంగలఖ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలోని మహేశ్వరి గార్డెన్స్ లో సోమవారం వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ 2047 లోపు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం, శక్తివంతమైన బీజేపీతోనే సాధ్యమన్నారు. ఆ సంకల్పాన్ని సాధించే దిశగా విశ్వగురువు భారత ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మార్గదర్శనంలో కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నాయకత్వంలో జాతీయ స్థాయి నుంచి ప్రతి రాష్ట్రం, నగరం, గ్రామం, బూత్ స్థాయి వరకు పార్టీని మరింత విస్తరించేలా, వరంగల్ జిల్లాలో ప్రతిష్టత్మకంగా సభ్యత్వ నమోదు చెప్పట్టడం జరిగిందన్నారు. 18కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖ్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, సభ్యత్వ జిల్లా ఇంచార్జి పాపారావు, సభ్యత్వ సహ ఇంచార్జి పాపన్న, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ మరియు జిల్లా పదాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చ నాయకులు, మండల డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షర పోరాటయోధుడు - కాళోజి

తెలంగాణ తొలిపొద్దు!
ఉద్యమాల ప్రతినిధి!
హక్కులనడిగిన ప్రజల మనిషి!
నిజాం నిరంకుశ పాలనపై
వ్యంగ్యాస్త్రాలను సంధించిన-సవ్యసాచి!
రట్టి హళ్ళి లో జన్మించిన రవి కిరణం !
ఓరుగల్లులోని మడికొండలో మెరిసిన మణి దీపం!
తెలంగాణ జీవిత చలన శీలి!
సాంఘికచైతన్య సమా హారి!
ఒక్క సిరా చుక్క తోనే, లక్ష మెదళ్ళను కదిలించిన
అక్షర పోరాటయోధుడు!
ప్రజల గొడవనే.. తన గొడవగా..
పుట్టుకను, చావును..
దేశానికర్పించిన -ధీశాలి!
నా యాస నా భాష తెలుగనీ-
అన్య భాషలు నేర్చి, ఆంధ్రంబు రాదంటు
సకిలించు ఆంధ్రుడా..
సావవెందుకురా..? అనీ..
ప్రశ్నించిన-ధిక్కార స్వరం!
కాలానికి అతీతమైన వ్యక్తి!
బడి పలుకుల భాష, పలుకుబడుల భాష కావాలని..
కాంక్షించిన-తెలంగాణ భాషో
ద్యమకారుడు-ప్రజల మనిషి!
తెలంగాణ శివాజీ! మార్గదర్శి!
అతని బాటలో పయనిస్తూ
మన భాషను, మన యాసను
కాపాడుకుందాం!
జై తెలుగు.. జై జై తెలుగు..!
(ప్రజాకవి కాళోజి జయంతిని పురస్కరించుకొని..)



**తిరునగరి పద్మ**
తెలుగు భాషా ఉపాధ్యాయురాలు

# పుట్టుక నీది బతుకంతా దేశానిదని

**వెలుగెత్తి చాటిన ప్రజా కవి**

**కాళోజీకి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు**





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రముఖ ప్రజా కవి, సాహితీవేత్త కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా సోమవారం హనుమకొండ నక్కలగుట్టలోని ఆయన విగ్రహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... పుట్టుక నీది చావు నీది.. బతుకంతా దేశానిది అని మనిషి ధర్మాన్ని ఎలిగెత్తి చాటిన గొప్ప మానవతావాది, ప్రజా కవి కాళోజీ అని కొనియాడారు. తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ నిరంకుశ పాలకులను నిలదీసిన కాళోజి చిరస్మరణీయుడన్నారు. నిక్కచ్చితనం తన రచనలలో భాగమని నైజాం పాలనలో రజాకారులు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడి అరాచకాలు సృష్టించినప్పుడు అవకాశం చిక్కితే ఆ పాలకులను కాటేసి తీరాలంటూ నా గొడవ ద్వారా స్పష్టంగా పిలుపునిచ్చారన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా వరంగల్ లో కాళోజీ కళాక్షేత్రానికి ప్రారంభించుకోబోతున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ లో..

వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి ఆధ్వర్యంలో సోమవారం కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

### హనుమకొండలో..

కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లీఫ్ ఆర్ట్ తో గణపతి ప్రతిమ

**ప్రభుత్వ ఉపాధ్యాయురాలి అరుదైన ప్రతిభ**

**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** దేశ వ్యాప్తంగా గణపతి నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఒక్కరు విఘ్నలు తొలిగి విజయ పథాన నిలవాలని కోరుతూ గణపతిని పూజిస్తుంటారు. ఈ నవరాత్రులు గణపతిని విభిన్న రూపల్లో కొలుస్తుంటారు. తొర్రురులోని మైనార్టీ గురుకులంలో విద్యబుద్దులు నేర్పే ఆర్ట్ టీచర్ 'చిగురు మాలతీ' విద్యార్థులకు లీఫ్ ఆర్ట్ పై గణపతి బొమ్మను నేర్పిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ చిగురు మాలతీని పాఠశాల ప్రిన్సిపాల్ పి.వనజ, తోటి ఉపాధ్యాయులు అభినందించారు. లీఫ్ ఆర్ట్ అనేది అరుదైన విద్య అని ఆ విద్యను విద్యార్థులకు అందించడం గొప్ప ఆలోచన అన్నారు. అందులో విద్యార్థులకు విద్య, బుద్ధి, జ్ఞానం ప్రసాదించే గణపతి బొమ్మతో ప్రారంభించి నేర్పించడాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. మిగత ఆర్ట్ టీచర్స్ సైతం లీఫ్ ఆర్ట్ లో మేల్ ఆర్టిస్టులు రాష్ట్రంలో అనేక మంది ఉన్నప్పటికీ ఫిమేల్ లీఫ్ ఆర్టిస్టులు చాల అరుదుగా ఉన్నారంటూ కొనియాడారు.

# ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లు అంటే తెలుసా..?



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఇప్పుడు అందరూ చెరువుల పరిరక్షణ, హైడ్రా, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల గురించి చెప్పుకుంటున్నారు. అసలు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ అంటే ఏమిటి అన్నదానిపై చాలా మందికి క్లారిటీ ఉండటం లేదు. ప్రతి చెరువుకు ఈ రెండు మార్కింగులు ఉంటాయి. ఎఫ్టీఎల్ అంటే ఫుల్ ట్యాంక్ లెవల్ అని అందరికీ తెలిసినప్పటికీ దానిపై పూర్తి క్లారిటీ చాలా మందికి లేదు. ట్యాంక్ నిండితే ఎక్కడి వరకు నీరు వస్తుందో ఆ లెవల్ వరకూ నిర్మాణాలకు చాన్స్ ఉండదు. అవి పట్టాభూములు అయినప్పటికీ ఆ హద్దుల్లో శాశ్వత నిర్మాణాలు చేయకూడదు. వ్యవసాయం మాత్రం చేసుకోవచ్చు. దీన్ని పట్టించుకోకుండా ఎఫ్టీఎల్ లో నిర్మాణం చేపడితే.. ఆ నిర్మాణాన్ని కూలగొట్టి, ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. చెరువు 25 హెక్టార్ల కన్నా మించి ఉంటే ఆ చెరువు 30 మీటర్ల మేరకు ఎలాంటి నిర్మాణం కట్టకూడదు. అదేవిధంగా నీటి పరివాహక ప్రాంతాన్ని బఫర్ జోన్ గా పిలుస్తారు. చెరువు నిండిపోయి అలుగు పారే ప్రాంతాన్ని బఫర్ జోన్ గా పరిగనిస్తారు. ఇందులో నిర్మాణాలు ఉంటే..నీరు పారకం సమస్యగా మారి ఆయా చుట్టు పక్కల ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. అయితే ఈ బఫర్ జోన్ ఎంత ఉంటుందనేది అధికారులు నిర్ధారిస్తారు. చెరువులు, కుంటలు, కాలువలు ఉన్న ప్రాంతంలో పూర్తి స్థాయిలో ఆ చెరువు నీటి సామర్థ్యాన్ని అంచనా వేసి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ను మున్సిపల్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో దీనిని నిర్ణయిస్తారు. అయితే అధికారులకు ఈ విషయంలో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి.